క్లుప్తంగా

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వీరెల్లి చంద్రశేఖర్



నల్లగొండ టూటౌన్ : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు వీరెల్లి చంద్రశేఖర్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరెల్లి చంద్రశేఖర్ గతంలో పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు పని చేశారు.

ఎన్‌సీసీ విద్యార్థికి అభినందన



కళ్యాణ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

రామగిరి(నల్లగొండ) : గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన పరేడ్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా 31 టీ ఎన్‌సీసీ బెటాలియన్ నుంచి ఎన్జీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కేడెట్ కె.కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో కళ్యాణ్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కడారి మల్లేష్, వెంకటేశం, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ సీతారామ్ రాథోడ్, డాక్టర్ సుబ్బారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

మునుగోడు : మండల కేంద్రంలోని ఏడో వార్డులో కొందరు రోడ్డును కబ్జాచేసి ప్రహరీలు, మెట్లు నిర్మిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకుని మెట్లను, ప్రహరీలను కూల్చివేయాలని కోరుతూ ఆ వార్డులోని ప్రజలు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి మురళికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెరమాండ్ల నర్సింహ, పుల్లమ్మ, లక్ష్మమ్మ ఉన్నారు.

ఇంటింటికీ తెలుగుదేశం

చండూరు : తెలుగుదేశం పార్టీ హయంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకుందని, టీడీపీని ప్రజలు ఆశీర్వదించి ఆదరించాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం చండూర్ మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, మండల కన్వీనర్ ఎర్రజెళ్ల లింగయ్య పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

మునుగోడు : బీజేపీ విధానాలను ఎండగట్టేందుకు ఈ నెల 17 నుంచి 29 వరకు సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం కోరారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యుడు నాంపల్లి చంద్రమౌళి, కర్నాటి మల్లేషం, మండల కార్యదర్శులు మిర్యాల భరత్ కుమార్, ఏర్పుల యాదయ్య, జేరిపోతుల ధనంజయ్య, సాగర్ల మల్లేష్, యసరాని శ్రీను, ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, వీరమల్లు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సోమన్న జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి, సోమన్న

నకిరేకల్ : బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత చింతల సోమన్న జన్మదిన వేడుకలను నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని నెల్లిబండ, కడపర్తి, గొల్లగూడెం, చందంపల్లి గ్రామాల నుంచి సోమన్న అనుచరులు భారీ ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేసి సోమన్నకు తినిపించారు. మాదగోని అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

12న విశ్వకర్మ పురస్కారాలు

చండూరు : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 12న జరిగే విశ్వకర్మ మహిళా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం మండల అధ్యక్షుడు మద్దోజు సుధీర్ బాబు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. విశ్వబ్రాహ్మణులు అధిక సఖ్యలో పాల్గొనాలన్నారు.

'కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కేంద్రం'

నల్లగొండ టూటౌన్ : కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వస్తుంటే జీర్ణించుకోలేని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. అక్రమ కేసులతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్‌ఎస్ జిల్లా నాయకురాలు మాలె శరణ్యారెడ్డి అన్నారు. శుక్రవారం వీటీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో సింగం లక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు దుబ్బ రూప, గార్లపాటి రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి



గడియారం సెంటర్‌లో సావిత్రీబాయి పూలేకు నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



నల్లగొండలో నివాళులర్పిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు



సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంజీయూ అధ్యాపకులు, విద్యార్థులు



చిట్యాలలో సావిత్రీ బాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు అన్నారు. శుక్రవారం సావిత్రీబాయి పూలే 127వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక గడియారం సెంటర్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ భారతదేశంలో నూట ఎనభై సంవత్సరాల క్రితం పాఠశాలలను నెలకొల్పి స్త్రీలకు విద్యనందించిన మహనీయురాలని కొనియాడారు. సావిత్రీబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కాసోజు విశ్వనాథం, నల్ల సోమమల్లయ్య, నేలపట్ల సత్యనారాయణ, చొల్లేటి ప్రభాకర్, చిక్కుళ్ల రాములు, కేశబోయిన శంకర్‌ముదిరాజ్, నకిరేకంటి కాశయ్యగౌడ్, గుండా కోటప్ప, పసుపులేటి సీతారాములు, నాగులపల్లి శ్యాంసుందర్, సింగం వెంకటయ్య, గోగికార్ శంకర్, చింతల శేఖర్, వీరమల్ల భాస్కర్, రమేష్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా బీసీ సంఘం నాయకులు సావిత్రీబాయి పూలేకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, సైదులు, మునాస ప్రసన్నకుమార్, గుండు వెంకటేశ్వర్లు, మేడిశెట్టి యాదయ్య పాల్గొన్నారు.

ఎంజీయూ (నల్లగొండ రూరల్) : అట్టడుగు వర్గాలకు విద్య అందించేందుకు సావిత్రీ బాయి పూలే కృషి చేశారని ఎంజీయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి అన్నారు. శుక్రవారం యూనివర్సిటీలో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీ బాయి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు సుధారాణి, విద్యార్థులు మహేష్, రాణి, రాజశేఖర్, సుధ, కల్పన, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : సావిత్రీ బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి స్థానిక బీసీ విద్యార్థి సంఘం కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్‌యాదవ్, నరేష్‌గౌడ్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు యాదగిరియాదవ్, కొంపల్లి రామన్న, రమేష్, మహేశ్వరి, సంధ్య, రాజేశ్వరి పాల్గొన్నారు.

చిట్యాల : సామాజిక ఉద్యమకారిణి సావిత్రీ బాయి పూలే వర్ధంతిని చిట్యాలలో మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐతరాజు నర్సింహ, పాలమాకుల శంకర్, అనిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సీపీఐ ఆధ్వర్యంలో సావిత్రీ బాయి చిత్రపటానికి ఆ పార్టీ మండల కార్యదర్శి అక్బర్, పట్టణ కార్యదర్శి ఎస్‌కె. షరీఫ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొల్లూరి లింగయ్య, మేకల భిక్షం, దేశగోని బాలరాజు, గుండాల సత్తయ్య, బాల్‌రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్ : కడపర్తిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్, కడపర్తి గ్రామాల్లో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. చూపు కోల్పోతున్న లక్షలాది మందికి వెలుగు అందించే కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, వైస్ ఎంపీపీ గోర్ల సరిత వీరయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, బీఆర్‌ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, రాచకొండ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన పుట్ట శ్రీరాములు ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. అతడికి బీఆర్‌ఎస్ సభ్యత్వం ఉండడంతో పార్టీ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ. 2లక్షల విలువ గల చెక్కును శుక్రవారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బాధిత కుటుంబీకులకు అందజేశారు.

చిట్యాల : మండలంలోని వనిపాకల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.లాజర్, వైద్యాధికారులు కిరణ్‌కుమార్, స్రవంతి, నాయకులు కర్నాటి ఉప్పల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి



మందులు అందజేస్తున్న కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్ : దైనందిన జీవితంలో ఎంతో ఒత్తిడితో ఉండే మహిళలు తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నీలగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మెప్మా ఆర్పీలకు, పొదుపు సంఘాల మహిళలకు ఐఎంఏ భవన్‌లో ఉచిత వైద్యశిబిరం, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న మహిళల సమస్యలపై పోలీసు, న్యాయవాదులు, వైద్యులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, జేపీఓ ఖాదర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మెప్మా టీఎంసీ శ్రీనివాస్, సీఓ జ్యోతి, అనిల్, నర్సింహ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

ప్రతిఒక్కరూ తమవంతుగా ఐదు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మహిళా ప్రాంగణం రోడ్డులో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థలం ఉన్న ప్రాంతాల్లో యువత మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని కోరారు. కుండీలు, కూలర్లలో నీరు నిల్వ లేకుండా చూసుకుని ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్ కుమార్, బి. వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ అమలు చేయాలి



నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ రూరల్ : రైతు రుణ మాఫీని తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు వడ్డీతో సహా రుణమాఫీ అమలు చేయాలని, ఉచిత ఎరువుల హామీ అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులను ఆదుకోవాలని, ఫసల్ బీమా అమలుచేయాలని కోరారు. వ్యవసాయ రంగానికి ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పంపుసెట్లు, ట్రాక్టర్లు, డ్రిప్, ఇతర వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు భూసార కార్డులు అందించాలన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, నాగం వర్షిత్‌రెడ్డి, పోతెపాక సాంబయ్య, మల్లేష్‌యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు దీక్ష

నకిరేకల్ : రైతులకు లక్ష లోపు రుణమాఫీ అమలుచేయాలని, కరెంటు కోతలు ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో శుక్రవారం రైతు దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ లక్ష లోపు రైతు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోర్చా మండల అధ్యక్షుడు నలిమేల లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడుగుంట్ల సాయన్నగౌడ్, అయితగోని అనిత, ఎడ్ల రమేష్, పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్, మైల శ్రీనివాస్, నాగచందు, నారగోని వెంకటేశ్వర్లు, జానీ, యాదగిరి, ఉమా ,సైదులు, మనోహర్, సోమయ్య, రాంబాబు, రవి, రాములు లింగయ్య పాల్గొన్నారు.

కార్మికులకు ప్రమాద బీమా

చండూరు : చండూరు మండలం బంగారుగడ్డ గ్రామ పంచాయతీ కార్మికులకు ఆ గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేశం గౌడ్ శుక్రవారం పోస్టాఫీసు ప్రమాద బీమా చేయించారు. కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే రూ.10 లక్షల వరకు పరిహారం పొందే అవకాశం ఉందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీపీఎం దశరథ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, మహేశ్వరం నాగేష్, చెవుగోని సాయిలు, ముక్కాముల శేఖర్, మేడి విజయ్, ఏనుగు సైదులు, పులకరం శ్రీనివాస్, నిమ్మనగోటి వెంకన్న, వెంకటనారాయణ, లక్ష్మయ్య, సతీష్, శ్రీకాంత్, శేఖర్, రంజిత్, లోకేష్ ఉన్నారు.

నిధుల మంజూరు పత్రాలు అందజేత



పత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

చిట్యాల : పట్టణంలోని శాంతినగర్‌లోని షాదీఖాన భవన మరమ్మతులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో మంజూరైన రూ.10 లక్షల నిధుల మంజూరు పత్రాలను శుక్రవారం షాదీఖాన నిర్వాహకులకు చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, కోనేటి కృష్ణ, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, ఎండి.షూకూర్, పందిరి రమేష్, జిట్ట బోందయ్య, వరకాంతం నరేందర్‌రెడ్డి, దాసరి నర్సింహ పాల్గొన్నారు.

నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ నాదే



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ తనదేనని, త్వరలో కార్యాచరణ ప్రకటిస్తానని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన నకిరేకల్ మండలం పాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయంలో మొక్కు ముడుపు కట్టారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తాను నకిరేకల్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీలో ఉంటానని, అధిష్టానం టికెట్ తనకే ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగిగా ఈప్రాంతంపై అవగాహన ఉందని, సూర్యాపేట ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నకిరేకల్ ప్రాంత రైతులు తన దగ్గరకు వచ్చేవారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనమాల రమేష్, గునగంటి రాజుగౌడ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న చాడ కిషన్‌రెడ్డి

శాలిగౌరారం : మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వద్ద 19 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని పూర్తిగా తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు శేషభట్టర్ నర్సింహాచార్యులు, డాక్టర్ లక్ష్మణమూర్తిచార్యులు, జగన్మోహనాచార్యుల నేతృత్వంలో శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తిరుమలరాయునిగూడెం సర్పంచ్ గౌర వీరయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పల్లెపహాడ్‌ను అభివృద్ధి చేస్తా

నార్కట్‌పల్లి : మండలంలోని పల్లెపహాడ్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పల్లెపహాడ్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.2.50లక్షల వ్యయంతో చేపట్టిన మంచినీటి పైపులైన్ల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వేసవిలో నీటి కొరత రాకుండా ఎస్సీ కాలనీలో పైపులైన్ల పనులను ప్రారంభించామన్నారు. స్థానిక సర్పంచ్ కె. రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మమ్మ, మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తెమ్మ, బెండలపాడు సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఏఈ అరుణ్, కన్నెబోయిన సైదులుయాదవ్, వార్డు సభ్యులు తదితరులున్నారు.

ధ్యానంతోనే ఏకాగ్రత సాధ్యం

ఎంజీయూ (నల్లగొండ రూరల్) : నిత్యం ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత సాధించడం సాధ్యమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ డా. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యూనివర్సిటీలో విద్యార్థులకు ధ్యానం , సుదర్శనక్రియపై అవగాహన కల్పించారు. ప్రశాంతత ఏకాగ్రత కోసం విద్యార్థులు ప్రతిరోజు ధ్యానం చేయాలన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా జీవన ప్రక్రియ సాగేందుకు ధ్యానం ఉపయోగపడుతుందన్నారు. ప్రతి చిన్న విషయానికి మానసిక ఒత్తిడికి ఆందోళనకు గురి కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ మద్దిలేటి, సుధారాణి, భాస్కర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జయశంకర్, ప్రశాంతి, రామచంద్రు, మచ్చేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కేతేపల్లి : మండలంలోని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1993–1994 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు శుక్రవారం కేతేపల్లిలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 29 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఇంతకాలం తర్వాత ఎదురుపడడంతో ఉద్వేగ భరితులయ్యారు. సాయంత్రం వరకు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కొణిదల శ్రీనివాస్, గుణగంటి నాగరాజు, కుంచం శ్రీను, ప్రభాకర్, కొమరయ్య, పన్నీరు లింగయ్య, జిల్లాల రామ్మూర్తి, మహేష్, ప్రేమ్‌సాగర్,, కప్పల హుస్సేన్, నవీన్, సైదులు, కె.నాగయ్య, కేశవులు, శ్రీను, ఓంకారం పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



తిప్పర్తి జెడ్పీ హెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు



కట్టంగూర్ : బొల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



చిట్యాల : ఏపూరులో ..



నకిరేకల్ : వీవీఎం పాఠశాలలో..



మర్రిగూడ : శివన్నగూడ పాఠశాలలో..

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెంకటమ్మ, ఉపాధ్యాయులు సదానందం, శ్రీనివాసులు, చక్రధర్, దామోదర్‌రెడ్డి, మంజులత, పద్మలత, జ్యోతి, సుభాషిని, నాగమణి, ప్రభావతి, జ్యోతిర్మయి, హేమీమా పాల్గొన్నారు.

చిట్యాల : నేరడ గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల, ఏపూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏపూరు పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన గుమ్మి సులోచనరాంరెడ్డి రెండువేల రూపాయల విలువ గల బహుమతులు అందజేశారు. నేరడ, ఏపూరు హెచ్‌ఎంలు ఆర్.శరత్, సైదులు, సత్తయ్య, ఉపాధ్యాయులు దయాకర్, అనసూ య, సరిత, విజయ్‌కుమార్, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్‌లోని వీవీఎం ఎయిడెడ్ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భద్రయ్య, ఉపాధ్యాయుడు రామయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని రామచంద్రాపురం, చెర్వుఅన్నారం, బొల్లేపల్లి, పరడ ప్రాథమిక పాఠశాలలు, కట్టంగూర్, దుగినవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రతిభ కనబర్చినవారికి ఆబహుమతులు అందజేశారు. హెచ్‌ఎంలు కొండ శంకర్, పోశం సైదులు, ఆలకుంట్ల వెంకటేశ్వర్లు, ఆర్ జ్యోతి, సాయిలు, ఎస్ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మర్రిగూడ : శివన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు పోలె లింగయ్య, ఉపాధ్యాయులు పి.అనురాధ, కోమల్‌కుమార్, సైదిరెడ్డి, రామకృష్ణ, రవీందర్, పద్మావతి, షమిబాబు పాల్గొన్నారు.

ఫార్మారంగంలో ఉజ్వల భవిష్యత్

నల్లగొండ రూరల్ : ఫార్మసీ రంగంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఏపీలోని గుంటూర్ హిందూ కాలేజీ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ మద్ది రామయ్య పేర్కొన్నారు. శుక్రవారం చర్లపల్లిలోని నలంద ఫార్మసీ కాలేజీలో క్లినికల్ రీసెర్చ్ అండ్ రెగ్యులేటరీ ప్యాతువేస్ ఫర్ న్యూ డ్రగ్ డెవలప్మెంట్‌పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. వైద్య పరికరాల ఉత్పత్తిలో ఆసియాలోనూ భారత్ 4వ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జియాఉద్దీన్, కృష్ణారెడ్డి, ఎన్‌వీ.రావు, సురేష్, షబీర్, సంతోష్, భీమానాయక్, శివకృష్ణ, ఇర్ఫాన్, స్వప్న, వెంకట్‌రెడ్డి కవిత పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

చండూరు(గట్టుప్పల) : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులందరికీ పోషక పదార్థాలు అందేలా చూడాలని తేరట్‌పల్లి ఎంపీటీసీ గొరిగె సత్తయ్య అన్నారు. శేరిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆ గ్రామ సర్పంచ్ పద్మతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం మరింత బలోపేతం చేసిందన్నారు. పంచాయతీ కార్యదర్శి వనజ, వార్డు సభ్యులు మురళి, సత్తయ్య తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టేవరకు పోరాడుతాం



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మునుగోడు : మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో అమలుచేసేవరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బోడ సునిల్ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం మునుగోడుకు చేరుకుంది. ఈ సందర్భంగా మునుగోడు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి బోడ సునిల్ పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ ఉపాధ్యక్షుడు మామిడి కరుణాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇరిగి శ్రీశైలం పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

చిట్యాల : రాష్ట్రంలో రెండు లక్షల రజక వృత్తిదారుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల చొప్పున వందశాతం సబ్సిడీతో రుణాలు అందించాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండలో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సు ప్రచార కరపత్రాలను చిట్యాలలో శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాభై ఏళ్లు నిండిన రజక వృత్తిదారులకు ఆసరా పింఛన్లు అందించాలన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు ఐతరాజు నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకు పెద్దులు, అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, నలపరాజు శేఖర్, అనిత, శ్రీదేవి, శంకర్ పాల్గొన్నారు.